RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి125 పేజీలు 04 ఆదివారం19అక్టోబర్2025




## ఎన్‌హెచ్‌ఏఐ తీపి కబురు

మన సాక్షి గొంతుక డెస్క్ మీకు నచ్చిన వారికి ఈ ఫాస్టాగ్ వార్షిక టోల్ పాస్‌ను గిఫ్ట్ గానూ ఇవ్వొచ్చని పేర్కొంది. రాజమార్గ యాప్ ద్వారా ఈ పాస్?ను బహుకరించవచ్చని పేర్కొంది. యాప్?లోని యాడ్ పాస్ విభాగంలోకి వెళ్లి మీరు గిఫ్ట్ గా ఇవ్వాలనుకుంటున్న వారి వాహన నంబర్, కాంటాక్ట్ వివరాలు సమర్పించాలి. ఓటీపీ వెరిఫికేషన్ తర్వాత వార్షిక పాస్ యాక్టివేట్ అవుతుందని ఎన్?హెచ్ఏఐ తెలిపింది. కాగా దేశవ్యాప్తంగా 1150 టోల్ ప్లాజాల వద్ద ఈ ఫాస్టాగ్ యాన్యువల్ పాస్ లు చెల్లుబాటు కానున్నాయి. ఒక్కసారి రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకుంటే ఏడాది కాలం పాటు లేదా 200 ట్రిప్పులు (వీటిలో ఏది ముందు అయితే అది) టోల్ ప్లాజాలు దాటవచ్చని, అలాగే కేవలం ప్రైవేట్ నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే ఇది వర్తిస్తుందని ఎన్?హెచ్ఏఐ పేర్కొంది.

## మద్యం దుకాణాలకు 87000 దరఖాస్తులు



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో మద్యం దుకాణాల దరఖాస్తుల విక్రయాలతో ఎక్సైజ్ శాఖకు రూ.2,610 కోట్లు సమకూరింది. శనివారం రాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు 87,054 దరఖాస్తులు వచ్చాయి. శనివారం వరకే గడువు ఉండటంతో అర్ధరాత్రి వరకు జిల్లాల్లో దరఖాస్తుదారులు క్యూలైన్లలో ఉన్నారు. దీంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు తెలిపారు. చివరిరోజు బీసీ బంద్ నిర్వహించడం, బ్యాంకుల బంద్ కారణంగా దరఖాస్తు చేసుకోలేకపోయామని, గడువు పెంచాలని చాలామంది దరఖాస్తుదారులు చేసిన విజ్ఞప్తి మేరకు గడువును 23 వరకు పెంచుతున్నట్టు ఎక్సైజ్ కమిషనర్ పేర్కొన్నారు.

## జీతాలు కట్ చేస్తాం..



మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్ ఈ ప్రకటన చేశారు. తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా తన దృష్టికి వస్తే, సంబంధిత ఉద్యోగి జీతం నుంచి 10 నుంచి 15 శాతం వరకు కోత విధిస్తామన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఎలాగైతే అందుతుందో అలాగే కోత విధించిన డబ్బును వారి తల్లిదండ్రులకు కూడా అదే రోజున అందేలాగా చేస్తామన్నారు.

## బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి..



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తది. రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుంది” అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీ లు పదే పదే మోసానికి పాల్పడుతున్నాయి. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ లు బీసీ బంద్ కు మద్దతు తెలపటం నవ్వులాటలా ఉంది. బీజేపీ, కాంగ్రెస్ ల తీరు హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టు అనిపిస్తుంది. బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధాని కాళ్లు పట్టుకొనైనా రిజర్వేషన్లు సాధించాలి. 8 మంది ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుంది. త్యాగాల ద్వారా తెలంగాణ ఏర్పడింది. అదే విధంగా బీజేపీ ఎంపీల పదవుల త్యాగాలతోనే బీసీ రిజర్వేషన్లకు తొలి అడుగు పడుతుంది. బీజేపీ ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే వారి ఇళ్లను దిగ్బంధిస్తాం. కాంగ్రెస్ పార్టీ కూడా స్వాంతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తుందని' మండిపడ్డారు.




## ఉద్యోగులకు చంద్రబాబు దీపావళి కానుక

మన సాక్షి గొంతుక డెస్క్ ఉద్యోగులకు ప్రస్తుతానికి పెండింగ్ లో ఉన్న డీఏల్లో ఒకటి ఇవ్వాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మొత్తాన్ని నవంబర్ 1న ఇచ్చే జీతంలో కలిపి ఇస్తామని వెల్లడించారు.

## నిరుద్యోగుల కన్నీళ్లు తుడిచే పత్రాలు...



మన సాక్షి గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యం యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి పెట్టింది” అని అన్నారు. ఇప్పటికే గ్రూప్-1 ఉద్యోగాలు ఇవ్వగా, ఇప్పుడు గ్రూప్-2 నియామక పత్రాలు అందజేస్తున్నామన్నారు. ఇది ఇందిరమ్మ ప్రభుత్వం సంకల్పానికి ప్రతీక అని చెప్పారు. “పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఇలాంటి నియామకాలు చేయలేకపోయారు. మేము చేయకుండా అడ్డంకులు సృష్టించారు. అయినా యువత నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం” అని భట్టి పేర్కొన్నారు. “ఇవాళ మేము ఇస్తున్నవి కేవలం నియామక పత్రాలు కావు, నిరుద్యోగ యువకుల తల్లిదండ్రుల కన్నీళ్లు తుడిచే పత్రాలు” అని అన్నారు.

# అఖిల పక్షపార్టి ల ఆధ్వర్యంలో
# బీసీ బంద్ సంపూర్ణం







మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగింది ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చిన తరుణంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని బీసీ బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడానికి కట్టుబడి ఉంది. 100 సంవత్సరాల పైబడి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆర్థిక, సామాజిక,విద్య,రాజకీయ సర్వే నిర్వహించాం.సర్వే వివరాలు తో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపాము.గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో స్థానిక ఎన్నికల సమయంలో స్థానిక సంస్థలలో 50శాతం పెంచకుండా క్యాబ్ విధిస్తూ చట్టం తీసుకువచ్చింది.ఆ చట్టాన్ని తొలగిస్తూ ఆర్డినెన్స్ ఇచ్చాం.బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు,విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపినాము,అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపిన ఇలా అన్ని దశల్లో అవసరమైన చర్యలు చేపడితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొన్ని నెలలుగా బీసీ చట్టం అమల్లోకి రాకుండా అడ్డుకుంటుంది అని ఆరోపించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రమేనని బిజెపి నైజం రాష్ట్ర ప్రజలకే కాదు దేశం మొత్తానికి తెలిసింది అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల టౌన్ బీసీ సెల్ నాయకులు చిలువేరు బుచ్చి రామయ్య,బిట్ర ఉద్దండయ్య ఏ.ఎం.సి డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు,ఆవుల కిరణ్ కుమార్,తలుపుల వెంకటేశ్వర్లు, బుల్లెద్దు రాజేంద్ర,పత్తేపురపు సంగయ్య,మాగం ప్రసాద్,కోటా డేవిడ్,ఆలకృష్ణ,గొర్రె ముచ్చు విజయరావ్ ఐఎన్టియుసి జిల్లా నాయకులు వేల్పుల అనంత రాములు మైనార్టీ నాయకులు జహంగీర్,నూర్ మొహమ్మద్, మహమ్మద్ రహీం,షేక్ బాజీ గౌసుద్దీన్,ఫయాజు,కరిముల్లా జాకీర్ హుస్సేన్ స్థానిక సురేష్, దూదేకుల జానీ తదితరులు పాల్గొని బందును విజయవంతం చేశారు.



## ప్రభుత్వం బీసీ వర్గాల హక్కుల కోసం కట్టుబడి పని చేస్తుంది

### బీసీలకు పూర్తి మద్దతు తెలిపిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల జిల్లా అక్టోబర్ 18 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంధు కు పిలుపునిచ్చిన నేపథ్యంలో,గొల్లపెల్లి మండల కేంద్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో 42% రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని, బీసీ సంఘాలకు పూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం బీసీ వర్గాల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తుందని, 42% రిజర్వేషన్ సాధన దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ర్యాలీలో పెద్ద ఎత్తున బీసీ సంఘాల, దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎల్బీనగర్ లో బీసీల తెలంగాణ బంద్ ప్రశాంతం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐక్య కార్యచరణ కమిటీ జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపుమేరకు శనివారం ఎల్బీనగర్ లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చిన విషయం తెలిసిందేనని, బీసీలకు న్యాయం జరిగే వరకు సకలజనులంతా మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు గుజ్జ సత్యం, రాష్ట్ర కార్మిక శాఖ సంక్షోభం సభ్యులు ఎన్ఎస్ చారి, యాదవ్ హక్కుల పోరాట సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రవి యాదవ్, రఘురాం నేత, పాండురంగచారి, వెంకటేష్, బిసి సంఘాల అఖిలపక్ష నాయకులు ఉన్నారు.

## బీసీ జేఏసీ బంద్ కు..... భాజపా మద్దతు



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ కు బిజెపి పూర్తి మద్దతు ప్రకటించింది.బిసి హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమానికి బిజెపి కార్యకర్తలు మద్దతు పలికారు. శనివారం మల్యాల మండల కేంద్రంలో బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.కృష్ణయ్య నాయకత్వంలోని బీసీ జేసి పోరాటం సామాజిక న్యాయానికి ప్రతీక ప్రధాని మోదీ నేతృత్వంలోనీ కేంద్రంలో 27 మంది బీసీ మంత్రులు 1931 తర్వాత మొదటిసారి కులగణన చేపట్టిన కేంద్రం బిజెపి నిజమైన బీసీ అనుకూల పార్టీ కాంగ్రెస్ ఘోర వైఫల్యం: రిజర్వేషన్లపై హైకోర్టులో బీసీల వాదనలు సమర్థించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బీసీలను మోసం చేసిందని బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం అన్నారు.సంపూర్ణంగా బంద్ కు సహకరించిన వ్యాపారులకు స్కూల్ యజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. కర్బూజ చక్రం గౌడ్.జనగం రాములు. బండారి రాజ్ కుమార్.నీలం రవి.కోటి మల్లేశం. పరశురాములు. అజయ్. గుండేటి గంగారం. తాటిపాముల ఆంజనేయులు. పాల్గొన్నారు.

## బీసీల నోటి కాడ బువ్వను.. లాగేసారు..





(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాఠశాలలు, షాపులు బంద్ చేయటం జరిగింది. అలాగే అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించాం.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తక్షణమే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని డిమాండ్ చేసారు, బీసీ ల నోటికాడ బువ్వను లాక్కొవద్దని, 70 సంవత్సరాలనుండి బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని విమర్శించారుఈ కార్యక్రమంబీసీ ఎస్సీ ఎస్టీ లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్నాటి నరేష్ నేత, మాజీ వార్డ్ సభ్యులు గోల్లూరి శ్రీశైలం, మాజీ వార్డ్ సభ్యులు పల్నాటి అశోక్, యాదవ సంఘం అధ్యక్షులు పసుపుల పాండు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కొమ్ము అనిల్, బీసీ నాయకులు పల్నాటి తిరుమలేష్,వెంకటేష్ యాదవ, సాయికిరణ్ యాదవ్, కుమార్ యాదవ్, ముదిరాజ్ సంఘం నాయకులు ఘనపురం మల్లేష్, మాజీ వార్డ్ సభ్యులు గాజుల పల్లి నర్సింహా, రజక సంఘం నాయకులు చాకలి సిద్దులు,జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ పాల్గొన్నారు

## ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 18, (మనసాక్షి గొంతుక):చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణము వేద మంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతర అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యుల డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, ఈవో బి లక్ష్మీ ప్రసన్న, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 18, (మనసాక్షి గొంతుక):ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించదమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం హన్మకొండలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీ వరుణ్ రెడ్డిని ఎమ్మెల్యే కలిసి వివిధ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో తరచుగా విద్యుత్ ఒత్తిడి తగ్గిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్య పరిష్కారానికి కొత్త ఆపరేషన్ విభాగాలు, సబ్‌స్టేషన్ల మంజూరు అత్యవసరమని కోరారు. జనగాం జిల్లాలోని జఫర్‌గఢ్, లింగాల ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల్లో ఒక్క ఆపరేషన్ విభాగం మాత్రమే ఉండడం వల్ల సేవలు సమయానికి అందడం లేదని తెలిపారు. కునూర్ ప్రధాన కేంద్రంగా కొత్త ఆపరేషన్ విభాగం (జఫర్‌గఢ్ విభజన), మల్కాపూర్ ప్రధాన కేంద్రంగా కొత్త ఆపరేషన్ విభాగం (రాజవరం విభజన), వాడిచెర్ల ప్రధాన కేంద్రంగా కొత్త ఆపరేషన్ విభాగం (లింగాల ఘన్‌పూర్ విభజన), జఫర్‌గఢ్‌లో 132/33 కెవి సబ్‌స్టేషన్ ప్రతిపాదన, జఫర్‌గఢ్ మండలంలో 7 సబ్‌స్టేషన్లు ఉన్నప్పటికీ, లోడ్లు వేగంగా పెరుగుతున్నందున కొత్త 132/33 కెవి సబ్‌స్టేషన్ అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని నారాయణపూర్, చిల్పూర్ మండలంలోని నష్కల్, పల్లగుట్ట గ్రామాల్లో తక్కువ వోల్టేజ్ సమస్యలు తీవ్రమయ్యాయని అన్నారు. నారాయణపూర్, నష్కల్, పల్లగుట్ట గ్రామాల్లో 33/11 కెవి సబ్‌స్టేషన్ల మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ఎన్పీడిసిఎల్ సీఎండి వరుణ్ రెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించి, నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## విఘ్నేశ్వర భక్తాంజనేయ స్వామి వారి దేవాలయం పునరుద్ధరణ



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.శనివారంమొదటి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.పూజ అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలోకూడా మనాలి ఠాకూర్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ శదేవాలయ పునరుద్ధరణతో ఆ ప్రాంతానికి ఆధ్యాత్మిక శాంతి, సౌభాగ్యం కలుగుతుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరి జీవితంలో సానుకూల మార్పులు తీసుకువస్తాయి" అని పేర్కొన్నారు.స్థానిక భక్తులు, మహిళలు, యువతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదు..





(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:)రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు.. ఆవుల యాదయ్య తో పాటు..సీపీఐ నేత, బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో పలువురు నేతలు బంద్ నిర్వహించారు. బంద్ నిర్వహణలో భాగంగా చేపట్టిన నిరసనలో సీపీఐ, కాంగ్రెస్, బీసీ హక్కుల సాధన సమితి, ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవుల యాదయ్య మాట్లాడుతూ..బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడంలో హేతుబద్ధత లేదని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో.9ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో బీసీల కడుపు కొట్టేలా అగ్రకులాలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీలకు రిజర్వేన్లలో న్యాయం జరగాల్సిందేనని స్పష్టం చేశారు. కుల గణన ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచిందని, దాన్ని అడ్డుకోవడం సమంజసం కాదని వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను న్యాయపరంగా సాధించే మార్గాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అన్వేషించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దేవేందర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా నేత దత్తు నాయక్, మండల సహాయ కార్యదర్శి బ్రహ్మచారి, బీసీ హక్కుల సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. రమేశ్, బీసీ సంఘం నేత టి. చంద్రయ్య, కాంగ్రెస్ నేతలు , కాకి ఈశ్వర్, పాండు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షులు గణేశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు

మన సాక్షి గొంతుక గోదావరిఖనిశనివారంరామగుండం నియోజకవర్గం లో బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ ముదిరాజ్, జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి, మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, జనగామ మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, అంతర్ గ్రామ్ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, బండారి శ్యామ్,అందే రాజ్ కుమార్, బు%శీ%గ మహేష్, మెరుగు శ్రీనివాస్, జక్కుల పద్మ ప్రవీణ్, బియ్యాల మహేందర్, శివరామకృష్ణ, మామిడి వీరేశం మాడ ప్రభాకర్ రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస్, హర్ష, అభి, బాలు, కుమారు, దండు పవన్ తదితరులు బంధు కార్యక్రమంలో పాల్గొన్నారు

# నిరసన సెగలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు సుప్రీంకోర్టు న్యాయమూర్తి మీద పాశవిక దాడి ఇది దేశ గౌరవానికి భంగం కలిగించడమే కాదు దేశ రాజ్యాంగాన్ని ఇది విరుద్ధం అని దీనిని ఖండిస్తూ గౌరవ శ్రీ పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగా పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హాలియా ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన ధర్నా నిర్వహించి హాలియా ఎమ్మార్వో గారికి మెమోరీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదిష్ మాదిగ, మాట్లాడుతూ ఒక దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ మీద రాజ్యాంగం మీద దాడి చేసినట్టు ఇలాంటి దాడి జరగడం బాధాకరమని ఈ దాడి చేసిన రాకేష్ కిషోర్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి అని అన్నారు అంతేకాదు ఈ దాడి జరిగి పది రోజులు అవుతున్న నిందితుడిపై కేసు పెట్టకపోవడం అరెస్ట్ కూడా చెయ్యకపోవడం ఇది దుర్మార్గం అని అన్నారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్ మాదిగ, మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కె రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏంటి అని అదే ఆ అత్యున్నతమైన న్యాయస్థానంలో అగ్రకులాల వారు ఉన్నట్లయితే ఎవరైనా దాడి చేసేవారా ఆ స్థాయిలో ఒక దళితులు ఉండబట్టే ఆ స్థానానికి ఎంత విలువ ఇస్తున్నారో ఈ దాడే నిదర్శనం ఆ యొక్క వ్యక్తిపై దాడి చేయడం నిజంగా ఇది ఒక సిగ్గుచేటు దళితులకు దేశంలో ఎలాంటి విలువ ఉందో దీన్ని బట్టి తెలుస్తుంది దళితులను ఇంకా ఈ రకంగా చూస్తున్నారు అని దీనిబట్టే తెలుస్తుంది అని అంతేకాదు దళితులు ఉన్నతమైన స్థానములో ఉంటే అగ్రకులాల వారు జీర్ణించుకోలేకపోతున్నారని ఇదొక పెద్ద నిదర్శనం అని ఆయన అన్నారు ఇప్పటికైనా దాడి చేసిన నిందితుని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ,కొండలు, వెంకన్న,సైదయ్య, రాజశేఖర్,విజయ్, ప్రసాద్, దండెం రాంబాబు,జానయ్య, తదితరులు పాల్గొన్నారు






## బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన మందకృష్ణ

బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్లో భాగంగా రాష్ట్ర బందు పిలుపునివ్వడం జరిగింది ఈ బందుకు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ బందులో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆడెపు నాగార్జున మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదీస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్ మాదిగ, దండెం రాంబాబు మాదిగ,కొండలు మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## వరుసగా రెండోసారి మండల స్థాయి స్కూల్ ఆటలపోటీలలో ఛాంపియన్లు గా శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల అరుదైన ఘనత!




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన 2025-26 మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటుతూ మరోసారి తమ సత్తాను చాటారు.అన్ని విభాగాలలో ఆధిపత్యం చాటిన శ్రీనిధి స్పోర్ట్స్ టీములు క్రింది విజయాలను సాధించాయి.జూనియర్ గర్ల్స్ కబడ్డీ ప్రథమ స్థానం,సీనియర్ గర్ల్స్ కబడ్డీ ప్రథమ స్థానం, జూనియర్ బాయ్స్ కబడ్డీ ప్రథమ స్థానం, జూనియర్ బాయ్స్ వాలీబాల్ ద్వితీయ స్థానం,సీనియర్ బాయ్స్ ఖో-ఖో ద్వితీయ స్థానం,జూనియర్ బాయ్స్ ఖో-ఖో ద్వితీయ స్థానంసాధించి ప్రతీ విభాగంలో శ్రీనిధి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి ముందంజలో నిలిచి. పాయింట్ల ఆధారంగా ఓవర్ ఆల్ చాంపియన్ షిప్ ట్రోఫీని మరోసారి సొంతం చేసుకుంది.గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం వరుసగా రెండోసారి ఛాంపియన్స్ గా అవతరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఘనమైన అభినందన కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి.అంజన బాబు మరియు డైరెక్టర్ చందు మాట్లాడుతూ శ్రీనిధి విద్యార్థులు విద్యతోపాటు క్రీడా రంగంలోనూ అగ్రగాములుగా నిలవడం గర్వకారణం అని శ్రీనిధి పాఠశాలలో నిరంతర క్రీడలను ప్రోత్సహించడం వలన ఈ విజయం లభించిందని పేర్కొన్నారు.ఈ విజయాలలో నిరాతరం శ్రమించిన క్రీడాకారులను,వారికి శిక్షణ అందించిన పి.డి. ప్రవీణ్ కుమార్ మరియు శివ పి.ఈ.టి. కరిష్మాలను కరస్పాండెంట్ అంజన బాబు, డైరెక్టర్ చందు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డి.శ్రీను,ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

## రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి





మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్వైద్య వృత్తి పవిత్రమైనదని,రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూవైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు.ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు.వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు. కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని, అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు. విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.శంకర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నరేందర్, డా.రాజేశ్వర రావు,వైస్ ప్రిన్సిపాల్ లు డా.సరిత,డా.సృజన,డా. వేణు,డా.కిరణ్ కుమార్,డా. రాంప్రసాద్,వైద్య కళాశాల ప్రొఫెసర్లు,అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



మన సాక్షి గొంతుక

ఆదివారం19అక్టోబర్2025

## ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నిధులతో రూ. 193.75 లక్షల వ్యయంతో



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియాచేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ డ్రైనేజీ పనులు మార్కండేయ కాలనీ, సాధనా నగర్, కృష్ణ టెంపుల్, గాంధీ నగర్, వినాయక నగర్, బాపూజీ నగర్, తిలక్ నగర్, అంబేద్కర్ నగర్, ఏరియా పురుషోత్తం నగర్, విఠల్ నగర్, చంద్రశేఖర్ నగర్ మరియు ఇందిరా నగర్ ప్రాంతాల్లో చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీమతి అరుణ మున్సిపల్ అధికారులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుల. పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ మాజీ ఫోర్ లీడర్ మహంకాళి స్వామి దీటి బాలరాజు మేకల పోషం, డివిజన్ అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న శ్రీరాములు అందెల

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకులు చిత్రం శ్రీనివాస్ ఈరోజు కర్మన్ ఘాట్ లోని హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి మహా పడిపూజను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అయ్యప్ప స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రం శ్రీనివాస్ శ్రీరాములు ని ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ హిందూ ధర్మంలో భాగంగా వ్యక్తి నడవడిక మానవ జీవన విధానం భక్తి మార్గంలో నడవడానికి అయ్యప్ప దీక్ష ఎంతో దోహదపడుతుందన్నారు. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న నాటి నుండి కఠినమైన నియమ నిష్టలతో దైవ ఆరాధనలో ఎలాగైతే ఉంటారో...దీక్ష అనంతరం కూడా హిందూ ధర్మ రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, గురు స్వామి పాలుబాయ్ లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు కుంటి భాస్కర్, అంకంగారి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి వెన్నులో వణుకు పుట్టించాలి:



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్‌ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘాల ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు సక్సెస్ అయ్యాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ చౌరస్తాలో చాకలి ఐలమ్మ సహా మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేఎల్‌ఆర్ మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు రాజ్యాధికారం కల్పించేందుకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే... కేంద్ర బీజేపీ నాయకత్వం కుట్రలు చేస్తూ అడ్డుకుంటుందని ఆరోపించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పాత్ర అనన్య సాధ్యమైనదని కిచ్చెన్నగారు గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి, బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఇక్కడ ఓ మాట- ఢిల్లీలో ఓ మాట మాట్లాడుతూ... కుట్రలకు పాల్పడుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. అంబేద్కర్ , జ్యోతిరావు పూలే , చాకలి ఐలమ్మ కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో రాజ్యాంగ బద్ధంగా బీసీలకు రాజ్యాధికారం కల్పిస్తామని కాంగ్రెస్ నేత కేఎల్‌ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాలు, మహిళా నాయకురాళ్లు సహా స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్ ఎఫ్ సి ఎల్ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక గోదావరిఖని ఫెర్టిలైజర్ సిటీ.శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 69వ తిరునక్షత్రం సందర్భంగాశ్రీ వెంకటేశ్వర దేవాలయం, ఆర్ఎఫ్సిఎల్ లో శనివారం శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 69వ తిరునక్షత్రం సందర్భంగా విశ్వశాంతి కై ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి పవన్ కుమారాచార్యులు యొక్క మంత్రోచ్ఛనులతో శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, పంచాయుధ స్తోత్రం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి వికాస తరంగిణి వారు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తాతినేని నరసింహారావు రాజారాం సత్యనారాయణ గోవర్ధన్ రెడ్డి ఉప్పరి రమణ బయ్యప్ప ప్రభంజన్ రెడ్డి సౌజన్యంతో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగినది.

## అలుబాక లో సంపూర్ణ బంద్



వెంకటాపురం అక్టోబర్ (18) మన సాక్షి గొంతుక రిపోర్టర్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం అలుబాక లో విజయవంతంగా బీసీ బంద్ సంపూర్ణ బంద్ లో పాల్గొన్న వ్యాపార వాణిజ్య సంస్థలు అన్ని పార్టీలు కలిసికట్టుగా పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ సిపిఎం సిపిఐ బిజెపి పార్టీ సభ్యులు కార్యకర్తలు సంపూర్ణంగా బందుకు మద్దతు తెలిపి అందులో పాల్గొన్నారు. మరియు కుల సంఘాలు వాడ బలిజ సేవా సంఘం, మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నినాదాలు చేస్తూ నిరసనలు తెలియజేస్తూ భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారిపై బైఠాయించి సుమారు మూడు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల కొరకు రాష్ట్రవ్యాప్త 52 శాతం ఉన్నటువంటి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేకపోతున్న ప్రభుత్వ పాలకులకు మా హక్కులు మాకు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% అసెంబ్లీ తీర్మానం చేసినప్పటికీ కొంతమంది అగ్రకుల నాయకులు కోర్టుకు వెళ్లడం వల్ల హైకోర్టు ఈ యొక్క రిజర్వేషన్ను కొట్టి వేయడం జరిగింది. దాని దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టుకు వెళ్లిన ప్పటికీ సుప్రీంకోర్టు కూడా కొట్టివేసి పాత పద్ధతిలోనే ఎలక్షన్ కు వెళ్లాలని జీవో ఇవ్వడం బీసీ సంఘాలకు ఎంతో తీరని అన్యాయం జరుగుతుందని బీసీ సంఘాలు మీకున్నటువంటి హక్కులను అడగడం లేదు. మాకు రావాల్సిన వాటా మాకు ఇవ్వాలని కోరుతున్నాము. తప్పు మీదేమీ మేము అడుక్కోవడం లేదు మాకు రావలసింది మాకు ఇవ్వాల్సిందే లేనియెడల దశలవారి ఉద్యమాలు ఉధృతం చేసి మరోసారి తెలంగాణ ఉద్యమం ఎలా జరిగిందో అంతకన్నా 10 రెట్ల ఎక్కువ ఉద్యమాలు చేయడానికి బీసీ సంఘాలు ముఖ్యంగా అన్ని కుల సంఘాలు మరియు వాడబలిజ సంఘం వెనకాడబోమని తెలియజేశారు. ఈ బంద్ లో గంగినబోఈన కృష్ణ బనారీ సమ్మయ్యబొల్లె రాము. ఎక్కిల వెంకటేష్. రచ్చ పోషాలు ముని గ్రామస్థులు పాల్గొన్నారు




## అభివృద్ధి చేయడమే నా ధ్యేయం అంటున్నా ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక గోదావరిగౌతమి నగర్.కార్పొరేషన్ ఏరియా.ట్రాన్స్ఫర్ డ్యూటీ నిధులతో రూ/181.75 లక్షల గాయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినా ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులుఎం.ఎస్. రాజ్



ఠాకూర్ నగర పాలక సంస్థ పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ పరిధిలో ట్రాన్స్ఫర్ డ్యూటీ నిధులతో రూ. 181.75 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మాతంగి కాలనీ, భవాని నగర్, స్వాతి ప్రింటింగ్ ప్రెస్ లైన్, సుదర్శన్ హాస్పిటల్ సమీపం, విజయ్ నగర్ బోర్డు, శివ సాయి జ్యువెలరీ సమీప ప్రాంతాల్లో నిర్వహించబడింది. ఈ సందర్భంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీమతి అరుణశ్రీ మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు




## బిసిల జస్టిస్ బంద్‌కు బిజెపి సంపూర్ణ మద్దతు:

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): బిసిలకు న్యాయం జరగాలని బిసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ లో భాగంగా శంకర్‌పల్లి మండల మోకిల గ్రామంలో బంద్ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. బీసీ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ, స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వెన్నఈశ్వరప్ప నిరసన తెలియజేశారు.డా. వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ బీసీలు పోరాడుతున్నది, కేవలం రిజర్వేషన్ల కోసం కాదు, ఆత్మగౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నాం. భారత రాజ్యాంగం ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో 60% పైగా జనాభా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసి, రిజర్వేషన్లు ఇస్తామని, కొన్ని శక్తుల ద్వారా కోర్టుకు వెళ్లి, బీసీల హక్కులను కాలరాశారు. కోర్టు స్టే తీసుకురావడం అనేది బీసీల భవిష్యత్తును అంధకారం చేయడమే. ఇది సామాజిక న్యాయానికి విఘాతం. బీసీల రిజర్వేషన్ పై స్టే వచ్చినప్పుడు, దీనిని నిలువరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వైఫల్యమైంది? ప్రభుత్వం ఈ విషయంలో చిత్తశుద్ధి చూపాలి. లేదంటే, ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్ధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు లీలావతి బయ్యనంద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ కన్నా, చేవెళ్ళ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటయ్య, బీర్ల నర్సింహ, యాదయ్య, రాజాచంద్ర, కృష్ణ, షణ్ముఖేష్, రాజేష్, కరుణాకర్, వెంకటేష్, సంతోష్ కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బంద్ విజయవంతం

తిరుమలాయపాలెం అక్టోబర్ 18 //మన సాక్షి గొంతుక న్యూస్//బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాస్తారోకో. బంద్ లో భాగంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తిమ్మిడి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన బంద్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, కాంగ్రెస్, సిపిఎం, బిఆర్ఎస్, తెలుగుదేశం. బీఎస్పీ.పార్టీల. బీసీ సంఘాల ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం. బచ్చోడు. బీరోలు. పిండిప్రోలు గ్రామంలోని ప్రవేట్ స్కూల్ .ప్రభుత్వ పాఠశాలలు, బ్యాంకులను భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ .అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ .కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మి డి హనుమంతరావు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను. టిఆర్ఎస్ మండల నాయకులు గంట కృష్ణ. న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్. జర్నలిస్టుల సంఘం జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు బీసీ సంఘాల మండల అధ్యక్షుడు మేకల సైదులు. ఎన్నబోయిన రమేష్ లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని దీంట్లో నిర్లక్ష్యం బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు, ప్రజలను అయోమయానికి గురి చేయడానికి నేటి బంద్ లో బిజెపి పాల్గొనడం కూడా విడ్డూరంగా ఉందని అన్నారు, ఇప్పటి ఇప్పటికైనా తెలంగాణలోని ఇద్దరు కేంద్ర మంత్రులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ లు కేంద్రంతో మాట్లాడి బీసీ రిజర్వేషన్లు సాధించాలని ఆయన వారిని డిమాండ్ చేశారు, లేకపోతే భవిష్యత్తులో జరిగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఉద్యమాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాలన్ని చేపడతామని హెచ్చరించారు , ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్. కొలిశెలం స్వామి. ఉన్నం రాజశేఖర్. యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నల్లమల్ల నిరన్ కుమార్ బీసీ సంఘం మండల అధ్యక్షులు మేకల సైదులు తురక దినేష్ తురక వేణు రేఖ రామారావు నెర్సుల వెంకటేశ్వర్లు. కొప్పుల వెంకట్రావు. ఆలేటి రంగయ్య.గుగ్గిళ్ళ అశోక్. సర్దార్. పోలేపొంగు వెంకటేశ్వర్లు. మట్టే నాగేశ్వరరావు. మైనార్టీ సంఘం నాయకులు షేక్ ఇమామ్ ఎస్ డి ఇమామ్. గోళ్ళ లింగయ్య. తాటికొండ కిరణ్. కొమ్ము వీరబాబు. పరికపల్లి శేఖర్. తదితరులు పాల్గొన్నారు



### మరకత శివాలయంలో పూజలు చేసిన జూరాల

## ప్రాజెక్టు ఏఈ. కృష్ణయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామంలో వెలిసిన మరకత శివాలయంలో శనివారం జూరాల ప్రాజెక్టు ఏఈ కృష్ణయ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వీరితోపాటు మహబూబ్ నగర్ జిల్లా కానిస్టేబుల్ రామకృష్ణ, నరేష్ లు కూడా ఆకుపచ్చ శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ 1000 సంవత్సరాల క్రితం చాణుక్య రాజులు ప్రతిష్టించిన ఈ శివలింగానికి పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో దేవాలయం ఉందని వారన్నారు. అనంతరం దేవాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, ఆలయ కమిటీ సభ్యులు హనుమంతు, గోపాల్ వారికి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.

# కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందనే..

# బీసీ బిల్లు పై బీజేపీ కుట్ర

### బీసీ బంద్ విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం బీసీబంద్ కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇచ్చిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ఎండి మసూద్ లు అన్నారు. మండల కేంద్రంలో జరిగిన బి సి బందు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందనే బీసీ బిల్లును బీజేపీ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వంతో బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదు అన్నారు. 42శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధించుకుంటామని దిమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగామండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు, మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బాలకిషన్,గుర్రపు బాలరాజు, చెరుకురి శ్రీనివాస్,కోక్కలకొండ బాబు, దాచేపల్లి నర్సింగరావు ,దాచేపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



### నెహ్రూ స్టేడియం సందర్శించిన

## ఎం ఎస్ రాజ్ ఠాకూర్

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.ఆదివారం సాయంత్రం 6 గంటలకు అంగరంగ వైభవంగా జరిగే దసరా మరియు దీపావళి ఉత్సవాల సందర్భంగా ఈరోజు గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం ను ఏర్పాట్లను పరిశీలించారు వీరి వెంట పోలీస్ మరియు సింగరేణి మరియు ఎన్ టి పి సి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు

# పాడి పశువులకు గాలికుంటు

# నివారణ పరీక్షలు





జగిత్యాల జిల్లా అక్టోబర్ 18 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం అబ్బపూర్ గ్రామం లో శనివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్ తనిఖీ చేసారు.రికార్డ్స్ మెయింటైనింగ్,వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైనింగ్ లను పరిశీలించాగా200 లకు పైగా పశువులకి టీకాలు వేయడం జరిగిందని గుర్తించి పశువైద్యధికారి డాక్టర్ రవీందర్ సిబ్బందిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పశువులకు ఎలాంటి సమస్య వచ్చిన ఏదైనా జబ్బులు వచ్చిన వెంటనే పశు వైద్య కేంద్రం డాక్టర్, సిబ్బందికి సంప్రదించాలి. పాడి పశువుల రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలోసిబ్బంది వి ఎల్ వో రవీందర్,రమేష్, పాడి పశు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్

# విజయవంతం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమం విజయవంతం అయ్యింది.బీసీల రిజర్వేషన్లు, హక్కులు సాధించే వరకు ఉద్యమిస్తామని అత్యవసర సేవలు మినహా రాష్ట్రవ్యాప్తంగా బంద్ కొనసాగింది. బస్సులు డిపోలకే పరిమితం కాగా, వ్యాపార సంస్థలు , విద్యాసంస్థలు,స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపాయి. బీసీలకు న్యాయమైన వాటా లభించే వరకు పోరాటం కొనసాగిస్తామని బీసీ సంఘాలు స్పష్టం చేశాయి. ఈ బంద్ ద్వారా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు పోలీసులు అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ప్రతి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్, సిపిఐ, కాంగ్రెస్,సిపిఎం, బీసీ సంక్షేమ సంఘం, ముదిరాజ్ సంఘం, ఎమ్మార్పిఎస్, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.బీసీ బంద్ శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది.



# బీసీ జేఏసీ బంద్ విజయవంతం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లాలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ బంద్ ను జనగామ జిల్లాలో బీసీ జేఏసీ విజయవంతం చేసింది.ఉదయం 5గం,,ల నుండి బీసీ జేఏసీ నాయకులు చౌరస్తా చేరుకొని ఆర్టీసీ డిపో కి తాళం వేసి బంద్ ను ప్రారంభం చేశారు.100 కు పైగా బైకులతో జిల్లా కేంద్రంలో ప్రతీ రోడ్డు తిరుగుతూ బంద్ ను విజయవంతం చేయాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలు చేశారు.బంద్ లో పాఠశాలలు, కళాశాలలు,వ్యాపార సంస్థలు, చిన్న వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు.బీసీ జేఏసీ బంద్ కు ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం,మాదిగ కుల సంఘం,వివిధ రాజకీయ పార్టీలు,ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ సంఘాలు మద్దతు తెలిపాయి.వారికి అందరికీ జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు,జాయ మల్లేశం,పందుగ హరీష్,సెవెల్లి సంపత్,దూడల సిద్దయ్య గౌడ్,డా.కల్నల్ బిక్షపతి,బాల్దే సిద్దిలింగం,మేడ శ్రీనివాస్,ధర్మపురి శ్రీనివాస్,నారోజు రామేశ్వర చారి,మల్లిగారి రాజు,చింతకింది మల్లేష్,గదెపాక రాం చందర్, ఉడుగుల కిష్టయ్య,కొల్లిపాక నరసింహులు,చౌదరిపల్లి శేఖర్,కంచ రాములు, నాగపురి కిరణ్,బక్క నాగరాజు,సాదిక్ అలీ, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్,వారాల రమేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు సునీల్,బోట్ల మహేష్,రవీందర్,డా.రాజమౌళి,బైరు బాబు,మద్దోజు గంగా బవాని,చిన్నబోయిన రేఖ, లలన శ్రీ,ఉల్లెంగుల సందీప్, శ్రీను,పులిగిల్ల శివ,లోక్కుంట్ల ప్రవీణ్,మేకల కళింగ రాజు, ప్రశాంత్ యాదవ్,మేకల సమ్మయ్య,అభిలాష్,వెంకన్న, చారి,గన్ను కార్తిక్,నల్లా రాహుల్,సందీప్,చిక్కుడు నాగేష్,గడ్డం కృష్ణ,సేవెల్లి మధు,మంగ రామకృష్ణ,కాగితాల అజయ్, కాముని శ్రీనివాస్,రమేష్, సిద్ధులు,శ్రీరామ్,సంజీవ,సంపత్,సానిక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## బీసిలకు 42 శాతం రిజర్వేషన్ లు
# అమలు చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు టీఆర్పీ జిల్లా నాయకులు మంద దిలీప్ అధ్యక్షతన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ చేయించగా కళాశాల,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్తి మద్దతు తెలిపారు.తెలంగాణ రాష్ట్రబంద్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యంగా జనగామ పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేసి తెలంగాణ బంద్ ను విజయవంతం చేశామని మంద దిలీప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిట్టబోయిన నరేష్,ఎండి సిరవుద్దీన్ ,మల్లేశం,బొంకురి రమేష్,నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే చర్యలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు హెచ్చరించారు. ఫుట్‌పాత్‌లపై ఉన్న తోపుడు బండ్లు, చిరు దుకాణాలు, షెడ్లు, ఇతర వస్తువులను,సిబ్బందితో తొలగించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వ్యాపారులపై కేసులు నమోదు చేస్తామని,ఫుట్‌పాత్‌ల ఆక్రమణల వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు ఆక్రమణలకు గురవడం వల్ల ప్రజలు నడవడానికి స్థలం లేకుండా పోతుంది.ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు హెచ్చరించారు.

## చేగుంటలో బంద్ విజయవంతం




మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 18మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో బీసీ జె ఏసి ఆధ్వర్యంలో బీసీ బంద్ సంపూర్ణంగా కొనసాగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు అఖిలపక్షం నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం నుండే వర్తక, వ్యాపార, విద్యారంగ సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బీసీలకు మద్దతు తెలిపారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు చేగుంట గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు, అనంతరం గాంధీ చౌరస్తా వద్ద వారు మాట్లాడుతూ.. అన్ని పార్టీలు బీసీలకు మద్దతు తెలుపుతున్నారని వారు అన్నారు ప్రభుత్వం 42% రిజర్వేషన్ కల్పించిన అనంతరమే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో చేగుంట మండల హోల్ పార్టీస్ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ 42 శాతం వెంటనే అమలుచేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపి గవర్నర్ కి పంపిన ఇంకా అమలు చేయకపోవడం దానికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బంద్ పిలుపు ఇచ్చిన సందర్భంలో జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు అఖిల పక్ష నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ పక్షాన బైక్ ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ భారత జోడో యాత్ర లో పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయం తీసుకోవడం మనకు తెలిసిన విషయమే అందుకు గాను రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి శరేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట కట్టుబడి బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయడం జరిగిందన్నారు.అయినా కూడా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యసభలో కాని ,లోక సభ లో కాని బీసీ బిల్లు ఎందుకు ఆమోదించట్లేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తొందర్లో బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయకపోతే ఎక్కడికక్కడ బిజెపి ప్రభుత్వాన్ని అఖిలపక్షం ఆధ్వర్యంలో కట్టడి చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్ బోట్ల నర్సింగరావు,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్,బోట్ల శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి,మల్లేష్,సాదం జంపన్న,పత్తి నరేందర్,రఘు గౌడ్ ,రాజు, ప్రభాకర్,మరియు ప్రజా సంఘాలు,బీసీ సంఘాలు అన్ని కుల సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొని బంద్ జయప్రదం చేశారు.

# రిపోర్టర్ కూరపాటి విజయ్ కుమార్ తల్లి మరణం పట్ల "ప్రెస్ క్లబ్ సంతాపం"



తిరుమలాయపాలెం, అక్టోబర్ 18 //మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో సీనియర్ రిపోర్టర్ కూరపాటి విజయ్ కుమార్ తల్లి కూరపాటి మరియమ్మ (లచ్చుమ్మ)(89) శనివారం ఉదయం 11 గంటలకు అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆమె ఆరోగ్యం క్షీణించడంతో ఈ లోకాన్ని వీడారు. మరియమ్మ సాదాసీదా జీవన విధానం, మృదుస్వభావం, సన్మార్గబోధలతో గ్రామ ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే బంధుమిత్రులు, గ్రామస్థులు, మీడియా వర్గాలు ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సీనియర్ విలేఖరి విజయ్ కుమార్ ను పరామర్శించి ఆయనకు మనోధైర్యం చెప్పి ఓదార్చారు. ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ఆయన అండగా ఉంటుందని, ధైర్యం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. వారు కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పోలేపొంగు నాగరాజు, కార్యదర్శి పప్పుల శ్రీను, ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, గాదరి బాబు, గోవింద వెంకట్, గోవింద సురేష్, బోడపట్ల సతీష్, పోలేపొంగు వెంకన్న, కామల్ల వీరయ్య మెట్టు రుద్రరాజు వై శ్రీనివాస్, కూరపాటి ఉపేందర్ గండమల్ల ఉపేందర్ వై శ్రీనివాస్ తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మరియమ్మ మృతికి స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా వర్గాలు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 18 హైదరాబాద్ బీజేపీ ప్రభుత్వం బిల్లు ను ఆమోదం తెలుపకుండా బీసీ సంఘాల బంద్ కి మద్దతు తెలపడం హాస్యాస్పదమని కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కి ఆమోదం తెలపకపోవడం విడ్డూరంగా ఉందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు.పెద్దపెల్లి జిల్లా భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం బీసీ బంద్ కార్యక్రమం మండల బీసీ జేఏసీ నాయకుల తరుపున జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ హాజరై మాటల్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేస్తుందని ఆగ్రహించారు బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే పార్లమెంట్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను అవమానిస్తే సాహిచం,అగ్రకుల బీసీ ద్రోహుల్లారా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత హైకోర్టు వెల్లి స్టే ఇవ్వడమేంటి అని కోపద్రకులయ్యారు.భారత దేశ చరిత్రలో బీసీలపై అన్యాయంగా అడ్డుకుంటున్న అగ్రకులాలు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిబీసీ 42% రిజర్వేషన్ పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లి లోని జంతర్ మంతర్ నందు భారీ ఎత్తిన రెండుసార్లు దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల బీసీ నాయకులతో కలిసి మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు అందుకు కేంద్ర ప్రభుత్వం బీసీలపై కనికరం లేకుండా రాష్ట్రపతి ఆమోదించకుండా అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో42 శాతంబిల్లు రిజర్వేషన్ చేయాలని కోరారు.బీసీలకోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కి రాష్ట్రపతికి నివేదిక సమర్పించి బీసీ 42% ఇస్తూఎన్నికలనోటిఫికేషన్చట్టబద్ధంగాఇచ్చారు.యాదవ,గౌడ,ముదిరాజ్చాకలి,కమ్మరి,కుమ్మరి ,మంగలి,నేతకాని,ఎమ్మార్పీఎస్ లంబాడి,ప్రతీ కుల సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమారం యాదవ సంఘం నాయకులు రాపెల్లి రాజన్న యాదవ్,ఆవుల సురేష్ యాదవ్,మెండే మల్లేష్ యాదవ్,పుష్క మల్ల పున్నం చందు,శ్రీనివాస్,కొమ్ము విజయరాజు యాదవ్,వేల్పుల పర్వతాలు యాదవ్,చేసేవేని సత్యనారాయణ యాదవ్,లక్ష్మణ్ యాదవ్,భీమవరం మండల బిసి జేఏసీ నాయకులు గుడిమల్ల వెంకన్న,శ్రీకాంత్ గౌడ్,మాజీ జెడ్పిటిసి జల్పుల రాజకుమార్ నాయక్,ప్రణీత్ గౌడ్,రమేష్ గౌడ్ శ్రావణ్ గౌడ్ కొక్కుల నరేష్ కోల కిట్టయ్య యాదవ్ రాజేందర్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ కొమ్ము సురేందర్ యాదవ్ తరుణ్ యాదవ్ సురేష్ సతీష్ కుమార్ యాదవ్ పున్నం కట్ట నాగరాజు గోపాల్ భూమేష్ వడ్లకొండ తాళ్ల వేణు ప్రభాకర్ మల్లేష్ కుమార్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ పాకురుద్దీన్ బీసీ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీసీ బంద్ కు మద్దతు

అక్టోబర్ 18 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలోని రాయగిరి-మోత్కూర్ ప్రధాన రహదారిపైన బైఠాయించి నిరసన తెలుపుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని,బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సంఘాలతో కలిసి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు,బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ భాగస్వామ్యం కావడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు,ఎంఎస్పి అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం,కోరే బిక్షపతి,గడ్డం దశరథ గౌడ్, బండారి సత్యనారాయణ, మజ్జిగ నరేష్,ప్రతి కంఠం శాంతన్ రాజు,స్వామి విజయ్ తదితరులు పాల్గొన్నారు,

## బీటీ రోడ్స్ కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం




అక్టోబర్ 18 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో చాలా కాలంగా గుంతలు పడి అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల పరిస్థితిని గమనించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో, ఈ అంశంపై స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,తాజాగా మంజూరు చేసే రోడ్లలో వీటికే తొలి ప్రాధాన్యతగా తీసుకుంటాను అని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు,



# బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

తిరుమలాయపాలెం అక్టోబర్ 18// మన సాక్షి గొంతుక న్యూస్// తెలంగాణ రాష్టంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మద్దతుకు బీ ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలపడంతో శనివారం బీ ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కీసర సంకీర్త్ రెడ్డీ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల పరిధిలోని.వివిధ గ్రామాల్లోని ప్రభుత్వం కార్యాలయలను అధికారులతో మాట్లాడి బంద్ సహకరించాలని కోరుతూ కార్యాలయాలను బంద్ చెయ్యడం జరిగింది ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు 53 శాతం జనాభా ఉన్నారు వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడు బీసీలకు సరైన న్యాయం జరుగుతుందని దానికోసం అందరూ పోరాటం చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వశపంగు మల్లయ్య, మెట్టు వెంకటేశ్వర్లు, పోలేపంగు శంకర్ గండమల్ల ఉపేందర్,పాల్వాయి నరేష్, నేతకాని అక్షయ్, కొండ్రు జగదీష్, చిత్తనురి నరేష్, జక్కుల యాదగిరి, రమేష్, వెంకన్న, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పసుపులేటి సరస్వతమ్మ వర్ధంతి వేడుకలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 18 హైదరాబాద్ మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య సతీమణి పసుపులేటి సరస్వతమ్మ 21వ వర్ధంతి వేడుకలు శని వారం ఒంటిమిట్టలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి బ్రహ్మయ్య కుమారుడు రాజంపేట టీడీపీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్ తల్లి సమాధి వద్ద పుష్పాంజలి గటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన తల్లి పసుపులేటి సరస్వతమ్మ పేరుతో మెమోరియల్ ట్రస్ట్ ని స్థాపించి గత 45 సంవత్సరాలుగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపేరు ఇందులో భాగంగా ఆకలితో వున్నా బీధవాళ్ళకు సహాయ సహకారాలు అందిస్తూ అన్నం కోసం ఎదురుచూస్తున్నా వాళ్ళకి ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం బట్టలు పండ్లు పంపిణి విద్యార్థులకు విద్య సామాగ్రిని అందజేస్తూ కొనసాగిస్తున్నాం అని ఆయన తెలియజేశారు.

# శిథిలావస్థలో వైరులేని కరెంటు స్తంభం



జగిత్యాల జిల్లా అక్టోబర్ 18 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల కేంద్రంలో కరెంటు స్తంభాలు మార్పిడి లో భాగంగా స్థానిక గొల్లపెల్లి వైన్స్ ఎదురుగా ఓ స్తంభం శిధిలావస్థలో రోడ్డు కానుకొని ఉడటంతో ప్రమాదం పొంచి వుంది. ఈ స్తంభాన్ని తొలగించాల్సిన అధికారులు దాన్ని కొంత కాలంగా అలా వదిలి వేయడం పట్ల ప్రజలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ప్రమాదాం జరుగుతే గాని పట్టించుకోరా... నిత్య రద్దీగా ఉండే ప్రదేశం కాబట్టి వెంటనే అధికారులు స్పందించి శిధిలావస్థలో ఉన్న కరెంట్ స్తంభని తక్షణమే తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సనాతన ధర్మమే లక్ష్యం...ఆలయాల పరిరక్షణ



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్సనాతన ధర్మాన్ని కాపాడడమే లక్ష్యంగా, ఆలయాల పరిరక్షణ కోసం దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్, విశ్వ మానవ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, మహామండలేశ్వర్ 108 మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తెలిపారు. శనివారం తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు దేవాలయ ఆగమ పాఠశాల విద్యార్థులచే వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. పీఠాధిపతుల రాక సందర్భంగా దేవాదాయ ధర్మాదాక శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలోపీఠది పతులు మాట్లాడుతూ ం"సనాతన ధర్మం అంటేనే శాశ్వతమైన విధి. ఇది కాలాతీతమైన సత్యాన్ని ప్రతిబింబిస్తుందిబీ విశ్వం యొక్క ఉనికికి ఇది మూలం" అని పేర్కొన్నారు. విశ్వ మానవ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో ఇప్పటికే పలు దేవాలయాల్లో ధర్మ పరిరక్షణ కోసం అనేక ధర్మ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ఉన్న పురాతన ఆలయాల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏవైనా పురాతన ఆలయాలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవించి పూజించాలన్నారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీకాంతా రావు,ఆలయ ప్రధాన అర్చకులు రామ కృష్ణ, రఘు, స్థాన చార్యులు,కపిందర్ స్వామి ఉప ప్రధాన అర్చకులు చిరంజీవులు ఆలయ పర్యవేక్షకులు. సునీల్ కుమార్, చంద్రశేఖర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అబ్దుల్ కలాం ఏరియా సెంటర్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని.నగరపాలక సంస్థ పరిధిలోని అబ్దుల్ కలాం ఏరియా నుండి కళ్యాణ్ నగర్ ఉల్లిగడ్డల బజార్ వరకు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు 25 లక్షల (టి యు ఎఫ్ ఐ డిసినిధుల సహకారంతో చేపట్టబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత వెలుగు, రహదారులపై భద్రత కల్పించడం, రాత్రి వేళల్లో సౌకర్యవంతమైన వాతావరణం అందించడం కోసం సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రామగుండం పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రమంగా అన్ని డివిజన్లలో కూడా ఆధునిక సదుపాయాలను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహంకాళి స్వామి దీటి బాలరాజు. కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

# మనాలి ఠాకూర్ పాలకుర్తి మండలం వెంనూర్ గ్రామాన్ని సందర్శించారు.



మన సాక్షి గొంతుక గోదావరిఖనిపాలకుర్తి మండలం.గ్రామంలో స్థానిక ప్రజలతో ఆత్మీయంగా మమేకమై, సమస్యలు, అభిప్రాయాలు, అవసరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల అభ్యర్థనలు శ్రద్ధగా విని, గ్రామ అభివృద్ధి, మహిళా సాధికారత, యువత ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం వంటి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయడం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య ధ్యేయం అని పేర్కొన్నారు. ఏదైనా పథకం ద్వారా లబ్ధి పొందని అర్హులు ఉంటే, వారిని తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే వ్యక్తిగతంగా ప్రతి సమస్యపై స్పందించి తక్షణమే పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తారని హామీ ఇచ్చారు.అలాగే వెంనూర్ గ్రామంలోని మాజీ సర్పంచ్ పూజా సత్తయ్య గారి కాలు విరిగి బాధపడుతున్న విషయం తెలుసుకొని, వారిని మనాలి ఠాకూర్ పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలు మనాలి ఠాకూర్ ఆత్మీయంగా స్వాగతించి, తమ గ్రామ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పాలకుర్తికాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరి శ్రీనివాస్ మహిళా నాయకులు, యువత, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ కు మద్దతుగా వంట వార్పు కార్యక్రమం





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా మునిస్పల్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 42% బీసీ బిల్లుకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర బందులో భాగంగా హాలియాలో వంట వార్పు విజయవంతమైన బంధు కార్యక్రమం హాలియా సెంటర్లో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో వంట వార్పు సంపూర్ణ బంధు కార్యక్రమం ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్. నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో విద్యా ఉద్యోగ సామాజిక ఆర్థిక ఆరోగ్య విధానాల పైన జనగణన మరియు కుల గణన పైన 42% శాతం బీసీ రిజర్వేషన్లు ఉండాలని శాసనసభలో ఆర్డినెన్స్ ప్రవేశపెట్టి ఆమోదం కోసం రాష్ట్ర గవర్నర్ వద్దకు పంపితే దానిపైన కేంద్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కార దిశలో ముందుకు వెళ్లనందున జీవో 9 ప్రవేశపెట్టి 42% బీసీలకు స్థానిక సంస్థలలో కల్పించాలని జీవోని ప్రవేశపెడితే జీవో పైన కొందరు కోర్టుకు వెళ్లి కోర్టు ద్వారా జీవో చల్లనేరదని కోర్టుద్వారా వచ్చిన తర్వాత కొన్ని పార్టీలు సంబరాలు చేసుకున్నాయి వ రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారని తెలియజేస్తూ ఈరోజు జరిగిన వంట వార్పు కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి కోట నాగిరెడ్డి, సంఘీభావం తెలియజేసినారు ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పిల్లి ఆంజనేయులు, చెవ్వాకుల రాజు, గోర్ల ఈదయ పొదిల కృష్ణ, మజహార్ మొహినుద్దీన్ వెంపటి శ్రీనివాస్, కరెడ్ల నరసింహ. గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కాకునూరి చిన్న నారాయణ, కూరాకుల శ్రీనివాస్, పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, తన్నీరు పుల్లయ్య, కానమోని గౌతం,కాసర్ల గిరి రాజు శీను శేఖర్ మహేష్ శ్రీకాంత్ మహేష్ వినోద్ విగ్నేష్ శివ జయ కృష్ణ నితిన్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం



తిరుమలాయపాలెం అక్టోబర్ 18 //మన సాక్షి గొంతుక న్యూస్//బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం పిండిప్రోలు గ్రామంలో బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా టిడిపి ఆధ్వర్యం లో నిర్వహించిన బంధు విజయవంతంగా ముగిసింది. తెలుగుదేశం గ్రామ శాఖ అధ్యక్షులు పులుగుజ్జా జగదీష్ నాయకత్వంలో కార్యకర్తలు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులు గుజ్జు జగదీష్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న డిమాండ్ న్యాయ సమ్మతమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు బీసీల హక్కుల కోసం టిడిపి పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు డాక్టర్ సైదులు ఐతనబోయిన భూపాల్ చామకూరి రమేష్ పులుగుజ్జు వీరయ్య పూజల వెంకన్న బండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ద్వంద వైఖరిని ఖండించాలి. సీపీఎం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు అన్నారు. నిడమానూర్ లో బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బందులో భాగంగా సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ బందులో పాల్గొని అనంతరం నిడమనూరులో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. జనాభాలో సగభాగంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు న్యాయమైనదని రాష్ట్ర ప్రభుత్వం 9వ జీవో తెచ్చి అమలకు గవర్నర్ వద్దకు పంపిన బిజెపి ప్రభుత్వం నాయకులు అడ్డుకుంటున్నారని అన్నారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై బందుకు పిలుపు ఇచ్చిన సందర్భంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా గత్యంతరం లేక రాజకీయంగా పుట్టగతులు ఉండవనే కారణంతో బిజెపి నాయకులు కూడా బంద్ కు మద్దతు తెలపడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒకపక్క పార్లమెంట్లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలుపరచాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా అమలు కాకుండా గవర్నర్ ద్వారా బిల్లును,జీవో ను అడ్డుకొని బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ అవలంబిస్తుందని,అన్నారు. బీసీల పట్ల 42 శాతం రిజర్వేషన్ అమలుపట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలుపరచాలని లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు న్యాయమైనదని దీనికి ప్రజాస్వామ్యవాదులు సామాజిక శక్తులు, బిజీ సంఘాలు కలిసొచ్చే శక్తులతో కలుపుకొని బలమైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య, మల్లీ కంటి చంద్రశేఖర్, ఆకారపు నరేష్, కొంచెం శేఖర్, వింజమూరు శివ, వెంపటి మహేష్, శ్రీను, క్రాంతి, ఇంజమూరి పుల్లయ్య, కోటేష్ తదితరులు పాల్గొన్నారు

# బండ ప్రకాష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో శాసని మండల చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలను తిరుమలగిరి మండలం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మరియు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభల ఉపాధ్యక్షుడు అయినటువంటి పిడిగం నాగయ్య సారధ్యంలో జరిగాయి ఈ వేడుకలో నాగయ్య అదే విధంగా కార్యకర్తలు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది